

మనిషి-మనుగడా

శ్రీమతి వాసిరెడ్డి కాశీరత్నం

అరికార పార్టీలోవున్న రాజకీయ నాయకుడి లాగా పిలిపిలిలాడిపోతున్నది ఎండ. లైసెన్సులూ, పర్మిట్లూ ఇచ్చి బలిసిపోయిన లీడరు లాగా కమ్మొనిన్నూ కాకుండా వున్నాడు సూర్యుడు. ఆలా నిర్రవీగుతున్న ఎండలో మరి రోడ్డుమీద సోలిపోతున్నది బస్సు. ఎల క్లాసులోవెళ్ళన్నా మనచెవుల్లో కూరిపోతూ నిగిగిస్తున్న పువన్నాళంలా వుంది దుమ్ము. అది ఆకాశమంత ఎత్తున లేచిపోతున్నది. ఆబస్సులో కూర్చున్న వాళ్ళు అపోజిషన్ పార్టీలో సారపాటున చేరి వచ్చాత్తాప పడుతున్న వాళ్ళలాగున్నారు. తుమ్మంతా నాళ్ళ శరీరాలనిండా కొట్టుకుపోయి పిండిమరి దగ్గర పనిచేసే వాళ్ళలాగా వున్నారు.

ఎందరికైనా కాస్తంత జాగా అమర్చుకొని పుస్తకంతాలుం దా బస్సు. ఆ బస్సులో ఏలధారపూ లేకుండా నిలబడిన కండక్టరు చాలా హుందాగావున్నాడు. మరోస్టాపులో నూర్యోపనం చేస్తున్న కృష్ణుడి చేతిలో పుస్తకం వేయబోతున్న గయుళ్ళ చాలా హుషారుగావున్నాడు. పాసెంజర్లమీదనుంచినికార్లా పజాక్స్ చేస్తున్నాడు. తుమ్మలపాడు రాగానే కండక్టరు గట్టిగా కేకపెట్టాడు. బస్సుదిగి పైళ్ళున కాస్తున్న ఎండలో నిలబడింది.సరళ. గయుడికీ, కృష్ణుడికీ మధ్య నలిగిన అర్జునిడి లాగా నిట్టూర్చిందామె. మనిషి గ్రహాంతర యానాలు చేస్తున్నా ఈ వూరు మట్టిరోడ్డు మారలేదని విసుక్కుంది.

ఆరాకాసి ఎండలో చెరువులో నీళ్ళు లేక ఎండిపోతున్న తామరషవ్వలా వుంది సరళ. సూట్‌కేస్ వేలమీదపెట్టి మిహంమీద పడుతున్న వెంట్రుకలు సరిచేసుకుంది.

ఆడపిల్ల ఆసూట్‌కేస్ పట్టుకుని ఇంటికి వడివడిగానే బావుంటుందా? ఎవరి పని వాళ్ళు చేసుకుంటే తప్పేమిటి? ఇతర దేశాలలో ఎవరి పెట్టె వాళ్ళే పట్టుకుని నడిచిపోతారట. పెట్టెకూడా ఎవరో మోసుకురావాలను కోవటం వట్టి బూర్జువాతత్వం మూసిక దౌర్బల్యం.

తన ఆలోచనలకు తనే నవ్వుకుంది సరళ. తుమ్మచెట్టు క్రింద కాస్తంత నీడలోకి జరిగి విశ్రమిస్తుంది. చుట్టూ ఎవరెళ్ళ వాకనపడతారేమోనని పరకాయించి చూసింది.

"ఏవూరబ్బాగారూ? ఎవరింటికెళ్లాలి?" గిరుక్కున వెనక్కి తిరిగి చూసింది సరళ. "నోసీ సరళమ్మగోర్లా వెనగ్గా చూత్తే నేను కనుక్కోలేదండి. పెట్టె ఇటియ్యండి. మీ ఇంటికిపోదాం".

సరళ ఆశ్చర్యంగా చూస్తున్నది నాడిపైపు. వాడినోట్లో సిగరెట్టు కాలిపోతున్నది. క్షణ నికోమాటూ జాట్టుపైకి ఏగదోసుకుంటున్నాడు. అది మళ్ళీ మళ్ళీ మొహంమీదకి వచ్చిపడు తున్నది. వాడు సిగరెట్టు పారేసి పెట్టె పుచ్చుకున్నాడు. వెనక నడుస్తున్న సరళను చూసి గొట్టికాయలాడుతున్న కుర్రవాళ్ళు పక్కకు తప్పుకున్నారు. వాళ్ళలో ఒకడు గబుక్కున పైకెగిరి మాట్‌సుమీద కొట్టి చూశాడు.

"ఒరేయి, ఇది పెట్టెకాదు. బాక్సులోయ్ పిల్లలంతా ఆపెట్టెమీద కొట్టిచూస్తున్నారు.

"కేమ్, తప్పులేదన్నా కావాలా?" పీరాయి తమ్ముడు అదిలిస్తుంటే వాళ్ళు నవ్వుకుంటూ దూరంగా పరిగెత్తారు.

గడ్డి మోపులు మోసుకొస్తున్న ఆడవాళ్ళు కళ్ళకు అడ్డు పట్టుపడ్డంటే పెకెత్తి పట్టుకుని సరళవైపు తేరిపారజూశారు.

"దలమయ్య దొర బిడ్డకాదూ. పడూకుంటుందా?!"

"పెద్దసదువే. డిల్లీలో సదువుతుందంట. తంపుకొచ్చాలేనో?"

సరళకు నడుమ్మంటే అవమానాలు చెవులో పడ్డాయి. ఒక్కక్షణం ఏదో చెప్పలేనంత గర్వంగా ఫీలయింది సరళ.

బాడెంలో నడుస్తూంటే అటూ, ఇటూ బెంగళూరు పెంకుతో కట్టిన ఇళ్ళు వరసగా కనిపించాయి ఆశ్చర్యంగానాటేపైపు చూసింది సరళ. వాటి తమాషాగా పటలమీద బొమ్మ ఇళ్ళలాగా అన్నీ ఒక్క సమానంగా కనిపిస్తున్నాయి. ఎక్కడో కాస్త దూరంగా రేడియో వినిపిస్తోన్నది. వరసగా ఆ ఇళ్ళలో రిపాలుమనుషులు నివసిస్తున్నారు. ఈవాళ్ళ కోసమే శ్రీనివాస్ రాళ్ళదెబ్బలు తిన్నాడు.ఆనాటి సంఘటనంతా మనస్సులో నెమరేసింది సరళను. ఇళ్ళుదగ్గర పడుతూవుంటే గుండెలు దడిగా కొట్టుకున్నాయి సరళకు. అమ్మనూ, నాన్ననూ చూసి ఎన్నో యుగాలయినట్లనిపిస్తోంది. ఏంచేస్తూ వుంటుంది అమ్మ? నాన్న ఏమి అనుకుంటేదేముంది? ఆయనెప్పుడూ రంపేస్తుంటూ వుండరు. ఎక్కడో పేకాటలో దొరుకుంటాడు.

ఏధి వాకిలి కనిపించగానే సరళకు వుత్సాహం ఎరేకు. పరిగెత్తుకుంటూ లోపలికి వెళ్ళింది. నిన్నటి చూడగానే "అమ్మా" అని కేకపెట్టి బాల్యపిల్లలాగా ఆచెవుకు అల్లుకుపోయింది—సరళ కెళ్ళు తులశమ్మ కళ్ళు సంతోషంతో నెరసిన వరేకుమాయి. మందకొడిగుండె తిప్పిపోయి మళ్ళీ విశ్రాంతికి తేరుకున్న రేడికూడాను చూసినట్లు అనిపించింది సరళకు తల్లి. ఎన్నాళ్ళకో కనిపిస్తున్న కూతురు మరి.

"వచ్చేదానివి కాస్త ముందుగా వుత్తరం రాయకూడదటే?"

తల్లి నిమ్మూరంగా అడుగుతుంటే సరళ పోయిగా నవ్వుతున్నది.

"సెలవులొచ్చాయి. మరింత ఒక్కనినిషం వుండబుద్ధి కాలేదమ్మా. వెంటనే బండెక్కేశాను.

కూతురువైపు ఆశ్చర్యంగా, తృప్తిగా చూసింది తులశమ్మ. సరళ మునుపటికన్నా అందంగా, నాజూకుగా వుంది. కొత్తరకంగా తలదువ్వుకున్నది.

వాన్నొక్కడికెళ్ళారమ్మా? కనబడటల్దూ".

సరళ ముందు అడిగిన ప్రశ్న అది.

"బజారుకెళ్ళారులే. నువ్వుమొందు స్నానం చేసి కాఫీ అదీ కానివ్వు. ఊరలోపల వచ్చేస్తారు.'

"బయటికంటే పేకాటకేనా?" సరళ నవ్వుతూనే అడిగినా తులశమ్మకు కోపం వచ్చింది.

"ఇంట్లో అడుగు పెట్టానో లేదో ఏమి ఆరాలు తీస్తున్నావే. పేకాటకో, బజారుకో వాకు తెలియదమ్మా!"

"సారీ లేమ్మా, వూరికే అడిగాను. పేకాటకు వెళ్ళినా భయంలేదు. నా స్కాలర్ షిప్పునాకున్నది. నాన్నడబ్బుమీదవలసినవసరం లేదు".

"ఏమి సంగనాని కబుర్లు చెపుతున్నావే ఇన్నాళ్ళూ ఏస్కాలర్‌షిప్పుమీద చదివావు. ఢిల్లీ పాకముందు పంపలేదూ డబ్బు? ఢిల్లీ నీళ్ళు బాగా వంట బట్టాయన్నమాట".

తల్లి సాధిస్తుంటే సరళ ఫక్కున నవ్వింది.

"అమ్మా, కబుర్లన్నీ రేపు. మూడులోఆల ప్రయాణం. సరిగా తిండిలేదు. నిద్రలేదు. మంచి వేడి నీళ్ళు, వేడివేడి భోజనం కావాలి. అతర్వాత తీరిగ్గా సాధించుదువుకాని."

సరళ హడావిడిచూసి తులశమ్మ నవ్వుకుంది.

నిద్రామెలుకువా కాని సుమ్మీ, నాలుగు గంట్లకే మెలుకువ వచ్చింది సరళకు. నుటూ ఏదో చిత్రమైన ధ్వనులు.కవ్వం తిరుగుతున్నవస్తడి. అదిలయబద్ధంగా సంగీత విద్వాంసుడు తాళం వేసినట్లు తిరుగుతున్నది. కవ్వం తిప్పే అతివ ఆకారంకూడా వూహించు కోగలదు సరళ. పెరవుల్లో వచ్చినప్పుడ చాలాసార్లు మజ్జిగ చిలకటం నేర్చుకుంటా నని తల్లిదగ్గర వూరాంచేసింది సరళ. అలా కవ్వం పట్టుకుని చిలుకుతుంటే శరీర మంతా లయగా వూగుతుంది. పాడవుగా వున్న జడకూడా తమాషాగా అటుఇటు వూగుతుంది. అది చాలా వుత్సాహకరమైన అనుభవం. కాని మజ్జిగ చిలుకుతానని సరళ చల్లకుండ పగలకొట్టేది. మళ్ళీ తులశమ్మ ఆచాయలకు రానిచ్చేది కాదు.

నవ్వుకుంది సరళ. బయట ఎక్కడో గంటలు గణగణలాడుతున్నాయి. ఎవరో బంధువులు వస్తున్నారన్నమాట. 'భోభో'అనడం, ఎడ్లు కాడికింద తలపెట్టటం — అంతా లీలగా వినిపిస్తున్నది. చిన్నప్పుడు చాలాసార్లు ఎడ్లబండిలో ప్రయాణం చేసింది. అసా శ్రీనివాసూ ఇద్దరూ జంటి తొట్టెలో తాడే కూర్చోవాలని పోట్లాడుకొనే వాళ్ళు.

"నువు ఆడపిల్లవు. లోపల కూర్చోవాలి. బండి నేనలోవాలి".

శ్రీనివాస్ ఎంత పోట్లాడినాతొట్టిలో కూర్చుని కదిలేది కాదు సరళ. "మొండికట్టె" అని నిసుక్కుని వూరుకునేవాడు శ్రీనివాసు.

చిన్నవాడి చేష్టలన్నీ కలలో చూస్తున్నట్లుగా కళ్ళముందు కదిలిపోతున్నాయి.

ఇక్కడే ఈవు శ్రీ సరళ గోరింటాకు పెట్టుకుని అట్టపిడ్డకు స్నేహితులతో కలిసి ఆడింది. వేపచెట్టుకు వుయ్యాల తగిలించి వూగారు. తెల్లవారుజామున లేచి చెన్నాలలో బాబాయి. హాస్టల్‌కదా! రూల్సుంటాయి. మనోకోళ్ళ రాజగీయాలు బాగా వర్చిస్తారన్న మాట"

"ఏదో పంచాయితీ ఆఫీసుకాడ రేడియో పెట్టారుగా అక్కడజనం వాగుతావుంటారులె. ఇంతకీ నువ్వు ఢిల్లీలో చదువుతున్నావా, వుద్యోగం చేస్తున్నావా?" సరళ ఒక్కనినిషం ఎలానిడమరిచి చెప్పాలో అర్థంకాలేదు. అయినా సవరించడానికి ప్రయత్నించింది.

"నేను చేసేపనిని రిసెర్చిఅంటారుబాబాయి. ఏదైనాకొత్తదానినిపరిశోధించుటనన్నమాట. లేబరేటరీలో సవిచేయాలి. ప్రొఫెసరు సహాయం కూడా వుంటుంది.

"బావుందమ్మా, నీ అమ్మ నీ కోసం ఎదురు చూస్తున్నదేనో, నెళ్ళి కాఫీతాగు ఇనాళ మీ నాన్న అట జోరు సీటున్నది. రెల్లవార్లూ ఆడుతున్నారు. నువ్వోస్తావని తెలియుదేనోనాలే." చంద్రయ్య నెళ్ళిపోయాక సరళ కాఫీలాగి వరండాలో నిలబడింది.

అన్ని వాకిళ్ళలోనూ పేడకల్లాపినల్లి నుగ్గులు వేశారు. ఎదుటి నుగ్గులో మూరయ్య నూరగారి ధర్మతిక్కుటుల్లుడు సజ్జ కంకులు పోసి కట్టతో కొడుతున్నారు. కర్ర వడ్డిపుచ్చుల్లా గింజలు దూరంగా రెడిపోతున్నాయి. కుంటిలో ఆడుతూ ఆ గింజల మీద్దూ కోళ్ళు మూగుతున్నాయి.

చిన్నప్పుడు మూరయ్యగారి అల్లుణ్ణి వెయ్యనే" "ఏ, దొరసానిలాగా పెదాలకు రంగేసుకుంటావా?"

"సరళా చూడవచ్చిన ఆడవాళ్ళలో ఎవరో కామెంట్ చేశారు.

"అమ్మా, చిన్న బ్రష్ వున్నది. నాకు తెలుసు. ఇది కంటి రెప్పలకు రంగు వేసుకోసు టానికికదూ."

"అబ్బ, ఇంటలో పాంటూ, షర్టూ కూడా వున్నాయిర్రా ఇక్కడకూడా అర్రను వేసుకుని చూపించక్కా."

కుర్రకారంతా సూపర్‌లో సూపా వన్నీ లాగి క్రింద పెట్టేశారు. అవన్నీ ఎగ్జిబిషన్‌లో పెట్టే పరీక్ష చేస్తున్నారు. వాటి మీద రన్నింగ్ కామెంట్రీ జరుగుతోంది.

అదంతా చూస్తుంటే సరళకు మతిపోయి నంత పనయింది. అవన్నీ పాడైపోతాయని సరళ దిగాలుపడి చూస్తుంటే పక్కనీది మాన్నుగారు వచ్చి సరళదగ్గర కూర్చుంది.

"సరళా, అక్కడ ఢిల్లీలో మనభాష, మాటాడతారే? వాళ్ళకు తెలుగొచ్చా? మన లాగే వుంటారా?"

"అబ్బేవాళ్ళకుతెలుగురాదు మామ్మగారూ! హిందీలో మాట్లాడుతారు. అక్కడ అనేక రకాల భాషలూ, మనుషులూ వుంటారు. ఎవరిభాష వాళ్ళదే".

"అంతా కీసరబాసరవ్వమాట. మనూళ్ళో లంబాడోళ్ళు మాట్లాడరూ. అట్టా వుంట దేనో మనుషులుకూడా అట్టాగేవుంటారా? ఆ అట్టాచెప్పు. మనభాషరాదు మనవుమాట కాదు. పెళ్ళి గిళ్ళి వద్దని మీనాయన్ని ఎగరించి పరిగి. తప్పటికి పెళ్ళిచేసుకుంటే పిల్లాపాపా కలిగేవాళ్ళు. అందరిలాగే సుఖంగా ఉండేదానివి. ఎక్కడో కానిదేశంలోవుండి ఏమి సుఖపడదామని పోయినావే."

ఢిల్లీగురించి మామ్మగారి వూహలు ఎలా వున్నా ఆమె గడుసుతనంచూస నుక్కుమీద వేలుపెట్టుకోకతప్పలేదు.

సరళ మామ్మగారికి జవాబు చెప్పకుండా తల్లిమొహం వంక చూసింది. సరళకు తల్లి మొహంలో విభావమూ కనిపించ లేదు. తనకేం సంబంధంలేనట్లుగా గంభీరంగా కూర్చుంది తల్లి. తులశమ్మకు మన సులో కోసరవుంది.ఆసంగతి సరళకూ తెలుసు.

ఇదివరకొకసారి తప్పితీసి పూచ్చీ పెట్టిన సనుసుగు వాళ్ళంతా బయటికి లాగాలని చూస్తున్నారు. ఎలాగైనా ఈసన్నివేశం నుండి తప్పించుకోవాలని వుంది సరళకు.

సరిగ్గా అప్పుడే సరళను రక్షించటానికి వచ్చినట్లు కనిపించాడు పీరాయి.

"నీనమ్మాయిగారా. ఢిల్లీనుండి వచ్చా రంటగా. పూదుమ్మాడు సెప్పిండు. బాగున్నారా?

సరళగబగబా పీరాయిదగ్గరకు పరిగెత్తింది. "ఏమిటి పీరాయి కబుర్లు? నేను వెళ్ళిన దగ్గరనుండి మావూరి ఇన్‌షాంపీ చెప్పాలి నాకు.

"ఇంకా నాకబుర్లింటారా అమ్మాయిగారు, పెద్దోరు అయిపోయారుకదా. పాయంత్రం వచ్చి అన్నిసెప్పుతాలెండి. కందిచేను కోసున్నా న్నుండి. నాయనగారిని తీసుకుపోదామని వచ్చిన"

"పీరాయి కందిచేనికి నేనూ వస్తాను. నువ్వు వాన్నలోచెప్పు"

మళ్ళీ చిన్నపిల్లలాగా సంబరాలు పడిపోతు న్నది సరళ.

"ఈఎండలోపడికందిచేలో ఏంచెస్తారమ్మా మీ అమ్మగారు అమ్మగారు ఒప్పుకుంటారా?"

"తనఅడవాళ్ళంతా ఇంట్లో పెద్ద పిటింగ్ పెట్టారు చెడ్డ చిరాగ్గావుంది. అలా బయటకు వెళితేకాని గొడవ వదిలేటట్లులేదు" తమాషాగా చెప్పింది సరళ. పకపకనవ్వాడు పీరాయి.

"పరే పదండి! మంచెకిందకూర్చుందురు గాని నాయనగారిని పిలుస్తానుండండి."

ఏరబన్నాడో పలమయ్య పొలానికి బయల్దేరాడు. మనుదూరం వెళ్ళేసరికి పొగేస్తూరు కనిపించాడు.టక్కున ఆగిపోయాడు పలమయ్య.

"పలమయ్యగారు రుసుదరంవుండి ఆది నాలయ ణ వచ్చాయి. అబ్బ! ఏంసెయ్యలే నోట్లు కట్టలు కట్టలు ఆట మాదోరుసేసుంటుంది. కిత్తీకొట్టు సుందరం నిమ్మల్ని పిల్చుకు రమన్నాడు."

ఒక్కక్షణం ఏమీ తేల్చుకోలేకపోయాడు పలమయ్య. కూతురు ఏమనుకుంటుందోనని భయం. ఆవలం పొగేస్తేన్ చెయ్యిపట్టుకుని లాగుతున్నాడు.

లాంగిపోతున్నాడు పలమయ్య.

"దేవాక పిసుంటలో వస్తాను. అమ్మాయిని నువ్వు పిలుకుళ్ళుపీరాలు. మరీ ఎండలో తిరగకమ్మా".

పీరాయి, సరళా ఇద్దరూ మాట్లాడ కుండా ఒకరివైపొకరు ఒకసారి చూసుకున్నారు.

సరళకు తండ్రిమీద కోపం ముంచుకు వస్తున్నది అయినా నిగ్రహించుకుంది. పొలం పట్టేదాకా పీరాయిదాకా నుమ్మనంగానే వున్నాడు.

పొలంగట్టుదగ్గర పడుతుంటే అడవాళ్ళు, మగ వాళ్ళూ ఏనిచేస్తూ కనిపించారు వాళ్ళకు.

"అమ్మాయిగారూ, మనుషులలోనే పిచ్చి మొక్కలున్నా దాచుకుంటున్నారా? ఎన్నిలెచ్చినా చాటున పాపం తీసేపోరుకదండి."

"ఇంకా అదంతా గుర్తుందా పీరాయి"

సరళ నవ్వింది. పీరాయి చెప్పింది నిజమే. పీరాయి నిన్నటొక్కటి లెచ్చినా ఇంకా లెక్కలు పుస్తకాలలో పెట్టి దాచి పెట్టేవారు కూడాను. ఇప్పుడు పుస్తకాలలో పెట్టి దాచి పెట్టేవారు కూడాను. స్నేహితులలో ఎప్పుడు మాట్లాడినా తెల్లా, నొక్కలూ, వాటి రకాలు ఇదితప్ప మరొకటి మాట్లాడేదికాదు. స్నేహితులంతా ఆనాడు "బాటనీ పిల్చ" అని పేరుపెట్టారు. బాటనీగురించి రైల్వేలోనో ఏమేమి పుస్తకాలున్నాయో, వాటిని ఎవరుతాశారో ఎవరు బాగారాశారో, అంతా రంటోపాటం. క్లాసుల్లో కూడా ఎవరు 'బాటనీ' గురించి చాలాగాచెప్పుతూంటే ఆనాడు పడికినే తెలసేది. ఎక్కడ ఏరకం మొక్కలు దొరుకుతాయో ఆనాడు తెలిసినట్లు ఏ స్టూడెంటుకే తెలసేదికాదు.

సరళ క్లాసులోపుంటే లెక్చరర్లు పాఠం జాగ్రత్తగా చెప్పేవాళ్ళు. బాటనీ అంతా ముందే చదివిస్తున్నదే పచ్చేది సరళ. బాటనీ పుస్తకం రమ్మన్నన కథలాగా, కథాఖండంలా కనిపించేది సరళకు. బాటనీకాక విద్యార్థులు మరో సబ్జెక్టు ఎలా తీసుకుంటారని ఆశ్చర్య పడేది.

సరళకున్న అంతులేని జిజ్ఞాసఆమెకు మేలు చేకూర్చింది. సరళ లభిరుచినికనిపెట్టి లెక్చరర్లు మరింత ప్రోత్సాహపుచ్చారు.ఢిల్లీ సీటు ప్రయత్నం చేయమని కాలేజి ప్రోత్సహించారు.

సరళ మంచెకింద కూర్చుంది. ఆక్కడికి కాస్త దూరంగా ఆకుచుట్టగా, ఎర్రగా ఏదో కనిపిస్తున్నాయి. ఎర్రటి ఎండలో వాళ్ళ ఒరేలు మాడిపోతున్నాయి. చకచకా కందికాయ కోస్తున్నారు.

తమంచెమీద కూర్చుని పర్సులు రాకుండా పడేసి తాళ్ళు విసురుతాను కాబోలు. మంచెమీద అమ్మాయిలను గురించి ఎన్నెన్నో కథలు. వడిసెంధాళ్ళతో 'పాయిలను గంగ వెర్రులెత్తించిన ఆడవాళ్ళు,

"""సెనగపూరెక్క తొడిగిన చిన్నదానా చిలక యొక్కటి వ్రాలెనా పలుపునందు వెంటతోను పోదనే నేనుసేతు?"

ఈ కవుందరూ నీడలోనే కూర్చుని రాసినవారు. ఎండలో నిలబడి కవిత్వం రాదు. సెనగపువ్వు రెక్క తొడిగిన చిన్నదనిపించదు. కళ్ళు బయర్లు కన్నిమ్మ సోలిపోతారు. రెక్కాడితేకాని డొక్కాడని శ్రమజీవులు వీళ్ళు.వాళ్ళనుగురించి కవిత్వాలు రాస్తున్నారని వాళ్ళకు తెలియదు.

కాసేపు తొందరగా పనికానివ్వాలని కూలి వాళ్ళమీద కేకలేసి పీరాయి సరళదగ్గర కొచ్చాడు.

"అమ్మాయిగారూ, మంచినీళ్ళు కావాలా? తాబేటికాయలో నీళ్ళు చల్లగావున్నాయి. కంది కాయలు ముదిరిపోయాయి కాని దోస కాయ తింటారా?"

"ఇప్పుడే ఒద్దు పీరాయి. వాన్న వస్తే నేను ఇంటికెళ్ళిపోతాను. అవును, కందులు బాగా అవుతాయా?

"ఏంకందులమ్మాయిగారూ. ఆరుద్ర వాన పడాలి. అదీ అదను. ఈఏడు మినుము పూర్తిగా పోయినట్లే ఈళ్ళు తల్లి ముండ మినుమొయ్య! మినుమంతా గొడ్లుమేపేరండి. పిల్లపెనట్కాకటే అవుద్ది"

సరళకు అర్థమయినా, కాకపోయినా ఏదో చెప్పుతూనేవున్నాడు పీరాయి.

"అబ్బ గాలి చాలా హాయిగా వుంది. పీరాయి! ఇంటిదగ్గర ఇలాంటి గాలివుండదు".

"పైరుగాతికదమ్మా. చల్లగుంటది! పొణం తేలిపోద్ది. అమ్మాయిగారూ ఇంకా మీనదు వెన్నాళ్ళుండి. నువ్వన్నం పెట్టరాదింది?"

ఇక్కడకూడా అదే ప్రశ్న. మనస్సులో విసుక్కుంది సరళ.

"నేను నువ్వన్నం పెట్టే పెళ్ళి చేసుకోను. పీరాయి! టక్కున చెప్పింది సరళ.

"ఎందుకూ నాయనగారికి జర్రపుడ్డనా?"

సరళ నవ్వేసింది.

"నేను అర్థమంగా పెళ్ళిచేసుకోను పీరాయి! ఎప్పుడో గట్టిగా చేసుకుంటాను'

"మిడుసీ ఇసిత్రమాటలండీ. ఇన్ని మాటలు నేర్చుకున్నారు నాయనగారి పేకాట మాన్పించరేండి. ఈవేర పల్లగుండ. ఎన సాయమన్న జాసుకోరాదు"

"నాన్నకు నేను చెప్పటమేమిటి పీరాయ్! లాభంలేదు"

"ఆపేకాటే లేకపోతే అంత మంచిదొరుం డారండి. కూలోళ్ళ పెళ్ళయన్న బూతుమాటో తిటరాదు. మా బాలసుండె. అసలు గూడెంల నాళ్ళేసనులుచేయడంలేదు. ఇంక రైతులేం చేస్తారు.

"నీ అమ్మదు కూడా ఎలక్షన్లకు నిల బడ్డాయటభదూ నాన్న చెప్పాడులే. సెంబరు కదా ఏంచేస్తున్నాడు మరి?"

"ఏంచేస్తాడండి వాడి బొంద. చిన్న రేడియో ఒకటి కొన్నాడు. అది పెట్టుకు కూసుంటాడు. కుర్రోళ్ళుపని చేసు వ్వారండి. ఏందో గుత్తంగాలాగు పేరుకుని కూసోతేరాయి. వంగోతేరాయి. ఇంకా పనెలు సుండి. సరళమ్మ గారూ. ఇన్నాళ్ళు ఢిల్లీలో కవున్నారుకదా. అక్కడ మనుషులెట్టుంటారండి?"

పీరాయి ప్రశ్నలకాపలగానే వుక్కిర్రుపడింది సరళ. ఎలా చెప్పటం? అజీర్ణం అర్థమయ్యేటట్లు కదూ.

సరళ కొత్తగా ఢిల్లీ వెళ్ళిన రోజులలో ఢిల్లీ పనిలత్తిలాగా కనిపించింది. ఏదో అర్థం కాని భయంగా, బాధ మనసును తడిపేది.

ఎక్కడో తుమ్మపొదుండి వచ్చిన సరళ అసమాధానాలలో ఇమిడిపోగలదా? వాళ్ళ కెలుపాంటూ, హిప్పీలను అనుకరించి వేసే షేషా లా జాళ్ళు, కత్తిరించుకున్న భాగాలూ, చేలుంటేని జాకెట్లూ లక్షీ సరళను తికమక పెట్టాయి. ఆజన సందోహాన్ని వాళ్ళ అల వాట్లను చూసి కొయ్యబారిపోయింది సీతాకాలంలో కరదు కట్టిచే చలనీ, వేసవిలో చండ్రగాడ్పులను కూడా ధైర్యంగా ఎదుర్కొన్నది.

ఆడపిల్లల హాస్టల్లో అమ్మాయిలు తమ ప్రియుళ్ళ కలుసుకోవడంకోసం ధైర్యసాహసం చేసుకుంటారని వెళ్ళటం చూసింది. నుబుజుబుటేబట్ట మనస్సు గట్టిపడింది. ఇప్పుడు సరళకున్నదికలలుకనే మనసు కాదు. జీవితంలో యదార్థాన్ని చూడగలిగిన వ్యక్తిత్వం. (ఇంకా వుంది)

కుమారన్ ఆశాన్

(6 వ పేజీ తరువాయి)

తున్నట్లు, కుమారన్ ఆశాన్' కూడా కోరాడని స్పష్టంగా చెప్పలేక పోయినా ఆ ఆశయం మాత్రం అతనిలో యేదో ఒక మూల అణగారి యుండుమన్నట్లు మనకు గోచరిస్తుంది. కాని ఈ మార్పు అవశ్యకమని చెప్పటకు నిదర్శ నలను మాత్రం అతడి కవితలలో మనం చూడ లేము.

అల్పకాలంలో అనల్పమయిన కీర్తిని సమకూర్చుంచి ఆధునిక మలయాళ కవితకు రూపురేఖలు దిద్దిన ఈ మహాకవి అల్పాయుష్కుడుగానే జీవితం వాంఛించడం చాలా శోచనీయమయిన విషయం. 1924 జనవరి 17వ తారీఖున అతడు దారుణమయిన ఆకస్మిక మరణానికి గురికావలసి వచ్చింది. అప్పటికి కరుణ' అనే కావ్యం, బుద్ధచరిత్రలోని రెండు కోటి' అని పిలవబడుతూ వుంది. తొణ్ణక్కాళ్' అనే ప్రదేశం అంటే అతనికి పల్లమాలిన అభిమానం. అందుచేత అతనక్కడే దేరాడు. కుంబలాన్' నుండి అలపీ' వరకూ పడవలో ప్రయాణం చేయాలి. తన మాతృదనులు కల్పిన ప్రత్యేకతలను తీసుకొని అతడు పడవ యెక్కాడు. కాని పడవవెళ్ళిన జడం బరువు ఎక్కువ కావడంచేత పల్లంలో కాబట్టలో అది మునిగిపోయింది. లవాన్' చిన్నతనంలో మంచి శతకాడూ కానీ అది యేమాత్రమూ ఇతనికి ఉపకరించే అవకాశము లేకపోయింది. పడవ ప్రమాదం జరిగిన సమయంలో తెల్లవారుజామున అతడు పడవలోపల గాఢనిద్రలో మునిగియున్నాడు. అందుచేత ఈదుకొని వచ్చి ప్రమాదం తప్పించుకునే అవకాశం అతనికి లేకపోయింది. పడవ ప్రయాణం జరిగిన 26 గంటలకు అతని మృతకళేరం కనుగొనబడింది. పల్లన' ప్రాంతంలోనే అతడికి ఉత్తరక్రియలు జరిగాయి. ఆ ప్రదేశంలోప్పుడు అతనిపేరుమీదుగా కుమరన్ కోటి' అని పిలవబడుతూ వుంది. తొణ్ణక్కాళ్' అనే ప్రదేశం అంటే అతనికి పల్లమాలిన అభిమానం. అందుచేత అతనక్కడే నివసించాడు.

లంసా
చాకెట్ టీ
లాంసా
టోఫీ టీ
మంచి వాసనతో, రుచికి ఒకసారివాడితూడండి నీ జీవితమంతా
నీల్‌గిరి టీ ఎంపోరియం
మొజాంజాహి మార్కెట్, హైదరాబాద్ -.

జుట్టు పోషణకు సాటిలేనిది
హిమానీ
హిమసార్
ఆయుర్వేద విధానంతో
తయారుచేయబడిన తలనూనె
గత 50 సంవత్సరాలుగా ప్రసిద్ధిగాంచినది
హిమానీ ప్రైవేట్ లి.
కలకత్తా-2
Prospexive/HIMANI 19
కె. కృష్ణమూర్తి అండ్ కం, బ్రాహ్మణ వీధి, విజయవాడ-1.

దాహపు మనస్సు దోర్లపు పిలుపు

నేడు మనస్సులో మాట ఉరికి వస్తోంది—మనస్సులో రహస్యం వెలికి వచ్చింది—నేటి పానీయం మజా నిస్తోంది. నిజంగా నేటి కాలపు పానీయం—లిమ్కా! కొంచెం కారం—లీపి, పులుపు మరియు మజా నిచ్చే నిమ్మ వాసన. ఆరోగ్యంలో తాజా దనం తెచ్చే విటమిన్ సి తో. గుర్తుంచుకోండి, లిమ్కా కాక్‌టెయిల్ మరియు పంచ్‌లో కలుపుటకు అత్యుత్తమమైనది.

ASP/B/L-39
Limca is the registered trademark of Bisleri (India) Pvt. Ltd.